

రైతు భరోసా కిసాన్ పథకం ద్వారా జిల్లాలోని 1,081 మంది కౌలు రైతులకు

రూ.81 లక్షలు లబ్ధి



రైతు భరోసా నిధుల మెగా చెక్కును అందజేస్తున్న ఇన్చార్జి కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్రంలో సొంత భూమిగల రైతు కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించడంతో పాటు కౌలు రైతు కుటుంబాలకు కూడా వైఎస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధి చేకూర్చే కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. ఇందులో భాగంగా మొదటివిడతగా జిల్లాలో 1,081మంది కౌలు రైతు కుటుంబాలకు రూ.81లక్షలు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి వరుసగా 5వ ఏడది మొదటివిడతగా కౌలు రైతు కుటుంబాలకు వైఎస్ఆర్ రైతు భరోసా పిఎం కిసాన్ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పంట సాగుదారు హక్కుపత్రాలు (సిసిఆర్‌సిలు) పొందిన వారిలో అర్హులైన 1,46,324 మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాలకు చెందిన కౌలు రైతులు, దేవాదాయ భూముల సాగుదారులకు తొలివిడతగా రూ.7,500ల చొప్పున రూ.109.74కోట్లు, పంట నష్టపోయిన 11,373మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.11.01కోట్లతో కలిపి మొత్తం రూ.120.75కోట్ల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా జమ చేశారు. ఈకార్యక్రమానికి జిల్లా నుండి వర్చువల్ విధానంలో ఇంచార్జ్ కలెక్టర్, చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, నగర మేయర్ అముద, జెడ్‌పి వైస్‌చైర్మన్ రమ్య, జెడ్పి మహిళాసాధికార సంఘ చైర్మన్ భారతి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు నియోజకవర్గానికి చెందిన 73మంది కౌలు రైతులకు రూ.5.48లక్షలు, పూతలపట్టు నియోజకవర్గానికి చెందిన 219 మంది కౌలు రైతులకు రూ.16.43లక్షలు, పలమనేరు నియోజకవర్గానికి చెందిన 90మంది కౌలురైతులకు రూ.6.75లక్షలు, కుప్పం నియోజకవర్గానికి చెందిన 112మంది కౌలు రైతులకు రూ.8.40 లక్షలు, పుంగనూరు నియోజకవర్గానికి చెందిన 294 మంది కౌలు రైతులకు రూ.22.05 లక్షలు, నగరి నియోజకవర్గానికి చెందిన 58మంది కౌలురైతులకు రూ.4.35లక్షలు, జి.డి.నెల్లూరు నియోజకవర్గానికి చెందిన 235 మంది కౌలు రైతులకు రూ.17.63 లక్షలు మొత్తం 1,081 మంది రైతులకు రూ.81.08 లక్షలు లబ్ధి చేకూరడం జరిగిందని ఇన్‌చార్జి కలెక్టర్ తెలిపారు.

'ఆదిత్య ఎల్1'పై ఆసక్తి

నేడు 11.50 గంటలకు ప్రయోగం
చెంగాళమ్మ ఆలయంలో పూజలు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

శనివారం ప్రయోగించనున్న ఆదిత్య ఎల్1 ప్రయోగం పై దేశంలో ఆసక్తి పెరిగింది. ఇటీవల చంద్రయాన్-3 ప్రయోగం సరికొత్త చరిత్ర సృష్టించడంతో సూర్యునిపై పరిశోధనల కోసం ప్రయోగిస్తున్న ఆదిత్య ఎల్ 1 ఎప్పుడెప్పుడా అని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. శనివారం మధ్యాహ్నం 11.50 గంటలకు జరుగనున్న పిఎస్ఎల్వి సి-57 రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్ 1 ప్రయోగించనున్నారు. ఆ సమయంలో పీఎస్ఎల్వీ సి-57 ప్రయోగ వీక్షణ కోసం అప్పుడే ఆన్లైన్ దరఖాస్తులు వెల్లువెత్తు తున్నాయి. చంద్రయాన్-3 అంచెలంచెలుగా దాటుకొని 3 లక్షల 80 వేల కిలోమీటర్లు చేరేందుకు 41 రోజుల సమయం పట్టింది. ఇది ప్రస్తుతం సుమారు నాలుగింతల ప్రయాణం ఎక్కువ చేయాల్సి ఉంది. ఈ ఆదిత్య ఎల్1లో 7 ఉపకరణాలను సూర్య పరిశోధనల కోసం పంపిస్తున్నారు.వాటిని ఇప్పటికే రాకెట్ శీర్ష భాగంలో ఉన్న ఆదిత్య ఎల్ 1లో అమర్చి ఉన్నారు. అమెరికా,జపాన్, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, చైనా తర్వాత సూర్య పరిశోధనల కోసం ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్న 5వ దేశం మనది. సూర్యగోళం నుంచి ప్రసరించే అత్యంత శక్తివంతమైన కాంతి ప్రభావాన్ని అధ్యాయం చేసేందుకు వీలుగా ఆదిత్య ఎల్1లో అమర్చిన ఏడు పేలోడ్లు పనితీరు ప్రదర్శించాల్సి ఉంది.ఇందులో నాలుగు పేలోడ్లు నేరుగా సూర్యుడిని అధ్యయనం చేస్తే, మిగతా మూడు పేలోడ్లు సమీపంలోని సౌర రుణువులు, అయస్కాంత క్షేత్రాల గురించి శోధిస్తాయి. శ్రీహరికోటలో ప్రస్తుతం ఆదిత్య ఎల్ 1 ప్రయోగంపై ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తి దృష్టి కేంద్రీకరించారు.

చెంగాళమ్మను దర్శించిన ఇస్రో చైర్మన్

తిరుపతి జిల్లా లోని సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయాన్ని ఇస్రో చైర్మన్ సోమనాథ్ శుక్రవారం దర్శించుకుని పూజలు చేశారు. అమ్మణ్ణి ఆశీస్సులతో చంద్రయాన్-3 విజయవంతం కావడం పట్ల అమ్మణ్ణికి పూజలు చేయడంతో పాటు శనివారం జరిగే ఆదిత్య ఎల్1 మిషన్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ ఇస్రో చైర్మన్ సోమనాద్ అమ్మణ్ణికి పూజలు చేశారు. ఆలయం వద్ద ఆయనకు ఈవో ఆళ్ళ శ్రీనివాసులు రెడ్డి స్వాగతం పలికారు. ఇస్రో చైర్మన్ మాట్లాడుతూ సూర్యుని పై అధ్యయనం చేయడం కోసం శనివారం ఉదయం 11:50 నిమిషాలకు ఆదిత్య - ఎల్1 మిషన్ ను ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. ఆదిత్య మిషన్ ప్రయాణం 125 రోజులు ఉంటుందని, సూర్యునికి సమీపంలోకి చేరుకున్నాక అక్కడ జరిగే వాతావరణ మార్పులను, ఉష్ణోగ్రత మార్పులపై పరిశోధనలు చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే నెలలో గగన్ యాన్ పరిశోధాత్మక ప్రయోగం ఉంటుందని తెలియజేసారు. చైర్మన్ తో పాటు షార్ డైరెక్టర్ రాజరాజన్ ఆర్ముగం,గ్రూప్ డైరెక్టర్ గోపినాధ్ ఉన్నారు.



తవ్వే (తోడే) స్తున్నారు...

- పర్యావరణ నిబంధనలకు తూట్లు
- నిద్రావస్థలో మైన్స్ అండ్ జియాలజీశాఖ



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తవేస్తున్నారు.. తోడేస్తున్నారు... ప్రభుత్వ నిబంధనలు తుంగలోతొక్కి అక్రమ ఇసుకరవాణా జిల్లాలో జోరుగా సాగుతోంది. ప్రభుత్వ పథకాల పేరిట వాగులు, వంకలు, రీచ్‌ల పేరిట యద్ధేచ్ఛగా అక్రమంగా ఇసుక తరలిపోతోంది. ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాల్సిన మైన్స్ అండ్ జియాలజీశాఖ మొద్దనిద్ర అక్రమార్కులకు వరంగా మారుతోంది. పర్యావరణ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నా అక్రమార్కుల వల్ల పర్యావరణ సమస్య ఏర్పాడి భూగర్భజలాలు తగ్గిపోయే ప్రమాదం లేకపోలేదు.... సాగు, తాగునీటి సమస్యలు ఏర్పడే ప్రమాదం లేకపోలేదు. దోచుకున్న వారికి దోచుకున్నంత అన్న చందంగా కళ్ళముందే అక్రమ ఇసుక దందా సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. టన్ను ఇసుక రూ.475కే విక్రయించాలని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నా.. పొంతన లేని సమాధానాలు చెబుతూ ఇష్టమొచ్చిన రేట్లకు అమ్మతున్నారు.

అక్రమ దందాకు జేపి పవర్ వెంచర్స్ లిమిటెడ్ సహకారం

ఇసుక తవ్వకాల కాంట్రాక్టును జిల్లాలోని ఓ ప్రముఖ నేత కన్ను సన్నల్లో నడిచే జేపి పవర్ వెంచర్స్ సంస్థ చేజిక్కించుకుంది. 2021 మే నుండీ ఈ ఏడాది మే నాటికి లీజు అగ్రిమెంట్ ముగిసింది. ఈ ఏడాది జూన్‌లో జేపి వెంచర్స్ జీఎస్టీ నెంబర్ సస్పెండ్ అయింది. అగ్రిమెంట్ ముగిసినా జీఎస్టీ నెంబర్ సస్పెండైనా అదే కంపెనీ పేరుతో అదే జీఎస్టీ నెంబర్‌తో దొంగ బిల్లులు ఇచ్చి మరీ ఇసుక అమ్మకాలు సాగిస్తున్నట్లు ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నారు. ఇటీవల ప్రతిపక్ష పార్టీ నేతలు ఇసుక తవ్వకాలపై నిర్వహించిన తనిఖీల్లో దొంగ బిల్లుల విషయం వెలుగులోకి తీసుకొచ్చారు. ఆన్‌లైన్ బిల్లులు ఇవ్వాల్సి ఉంటే మ్యాన్యువల్ బిల్లులు ఇస్తారనరే ఆరోపనలున్నాయి. డిజిటల్ చెల్లింపుల స్థానంలో మాన్యువల్ బిల్లులతో నగదు చెల్లింపు జరుపుతున్నారు. ఇసుక అక్రమదందాలో అధికారపార్టీ నేతలు హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చిత్తూరు రూరల్ మండలం నర్సింగరాయపేట నీవానదిలో జైప్రకాష్ పవర్ వంచర్స్ లిమిటెడ్ పర్యావరణ నిబంధనలు పాటించకుండా పర్యావరణ, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇసుక తవ్వకాలు చేపడుతున్నట్లు ఇక్కడి ప్రజలు ఆరోపిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. కట్టడిచేయాల్సిన అధికారుల్లో చలనం లేదు.

ఇసుక తవ్వకాలపై నిబంధనలివే...

గనులు భూగర్భజల, రెవెన్యూ శాఖల ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన జరిపిన తరువాత ఆయా ప్రాతాలను బట్టి ఎన్ని రోజులు ఎంత లోతు... ఎన్ని క్యూబిక్ మీటర్లు... ఎలా ఇసుక తీయాలి.. (మూన్యువల్, యంత్రాలు) అనే విషయాలను తెలియజేస్తారు. ఎక్కడైనా 1.5 మీటర్ల లోతుకు మించి ఇసుక తవ్వకాలకు అనుమతి ఉండరాదు. ఒక్కచోట అనుమతి తీసుకొని మరోచోట తవ్వకాలు చేపట్టరాదు. ఉదయం 6 నుండీ సాయంత్ర 6 గంటల వరకు సీసీ కెమెరాల నిఘాలో ఇసుక తవ్వకాలు, రవాణా చేయాలి. ఒక్కో పేబిల్లు లారీలో 21టన్నులకు మించి (12 క్యూబిక్ మీటర్లు) మించి ఇసుక రవాణా చేయరాదు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేసి భూగర్భజలాలను కాపాడాలి. తాగు, సాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలి.



'ఆడుదాం.. ఆంధ్ర' నిర్వహణకు ప్రణాళికలు :జెసి



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'ఆడుదాం..ఆంధ్ర' కార్యక్రమంను విజయవంతం చేయడానికి అధికారులందరూ కృషిచేయాలని, షెడ్యూల్ తయారు చేయాలని ఇన్చార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధింత అధికారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఈకార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని, విజయవంతం చేసేందుకు అందరూ కషి చేయాలని ఇందులో పాల్గొన్న అధికారులతో వాట్సాప్ గ్రూపులను వెంటనే క్రియేట్ చేయాలనన్నారు. మండల స్థాయిలో వార్డు, సచివాలయ సిబ్బంది, హెడ్మాస్టర్, టెక్నికల్ కమిటీ పీఈటీలు ఉండేటట్లు చూడాలన్నారు. అదేవిధంగా మండల స్థాయిలో ఎంపీడీఓ తహశీల్దార్, ఎంఈఓ, హెడ్మాస్టర్ పీఈటీలు ఉండాలన్నారు. నియోజకవర్గస్థాయిలో తహశీల్దారులు, ఎంపీడీఓలు గ్రౌండ్ ఇన్చార్జిలు, ఈవోపీఆర్డీలు, ఇంజనీరింగ్ అధికారులు ఉండాలన్నారు. అన్ని బందాలలోను టెక్నికల్ బందాలుండాలని ఇందులో తప్పనిసరిగా ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ప్రధానంగా ఆడుదాం- ఆంధ్ర కార్యక్రమంలో వాలీబాల్, బ్యాడ్మింటన్, కబాడీ, కోకోలతోపాటు 17 సంవత్సరాల నుండి పురుష, స్త్రీలకు బ్యాడ్మింటన్ ఉండేలా చూడాలన్నారు. ఈ ార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయిలో కోర్ కమిటీ వాట్సాప్ గ్రూపు, జిల్లాస్థాయిలో పాల్గొనే అధికారులకు సంబంధించి టెలిగ్రామ్ గ్రూపు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారీ విజయేంద్ర రావు, జిల్లా యువజన అధికారి మురళీకష్ణ, డిఎస్‌డిఓ బాలాజీ, డిపిఓ లక్ష్మి, డిఆర్‌డిఎ పిడి తులసి, డిఎల్‌డిఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'గుడ్ లక్ ఇస్రో'



ప్రజాశక్తి- బంగారుపాళ్యం:ఇస్రో ప్రయోగం విజయవంతం కావాలని ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సుభాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని టేకు మంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుడ్‌లక్ ఇస్రో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీన శనివారం ఇస్రో చేపట్టనున్న ఆదిత్య 1 ప్రయోగం విజయవంతం కావాలని ఇస్రో చేపడుతున్న ప్రయోగాలు యావత్ ప్రపంచానికి మంచి జరుగుతుందని గగనతలంలో గల వింతలు విశేషాలు భూమిపై ఉన్న మనుషులు కనుక్కునేందుకు ఇస్రో చేపట్టిన ప్రయోగాలు ఎంత అవసరమైనదని ఇస్రో చేపడుతున్న ప్రయోగాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సైన్స్ ఉపాధ్యాయులు షంషీర్ ఖాన్, విజయకుమారి, వేణురెడ్డి, వెంకటస్వామి, కేశవులు, వెంకట రమణ, దేవకి, అన్నపూర్ణ దేవి పాల్గొన్నారు.

బండపల్లి హైవే సమస్య పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి- పూతలపట్టు: కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాల మోపుతున్నదని వెంటనే తగ్గించాలని సిపిఎం సమరభేరిలో భాగంగా శుక్రవారం పూతలపట్టు మండలం బండపల్లి సచివాలయం కార్యదర్శికి సిపిఎం మండల కార్యదర్శి జ్యోతి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దుర్మార్గంగా విద్యుత్ ఛార్జీలు పెంచిందని రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని ధ్వజమెత్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు ఆపాలని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే పెట్రోల్ డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తేవాలని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేకప్యాకేజీ వెంటనే అమలు చేయాలని కోరారు. ఉపాధి కూలీలకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో నిధులు పెంచాలని, పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని దళిత, గిరిజనులు, మహిళలపై, జరుగుతున్న దాడులను ఆపాలని, వీటితోపాటు బండపల్లిలో హైవే సందర్భంగా అసంపూర్తిగా వదిలేసిన కాలవను పూర్తి చేయాలని దారిలో అడ్డంగా పడిపోవడానికి సిద్ధంగా ఉన్న కరెంటు పోల్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 4న మండల కార్యాలయం వద్ద జరిగే ధర్నాల్లో జిల్లాలోని ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



సచివాలయ కార్యదర్శి వినతిపత్రం అందిస్తున్న గంగరాజు

పిహెచ్‌సీల్లో 24 గంటలు అందుబాటులో ఉండాలి

వైద్యఆరోగ్యశాఖ కమిషనర్ శ్రీనివాస్



వీడియో కాన్ఫెరెన్స్‌లో జిల్లా నుంచి వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులతో పాటు సిబ్బంది 24 గంటలకు అందుబాటులో ఉండాలని వైద్యఆరోగ్యశాఖ కమిషన్ జే.శ్రీనివాస్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ కమిషనర్ శ్రీనివాస్, వైద్యశాఖ డైరెక్టర్ రామిరెడ్డిలు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికార్లతో వీడియోకాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ తీరుతెన్నులపై నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశాఖ కమిషనర్ మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24గంటలు అందుబాటులో ఉండాలని ప్రజల ఆరోగ్యం పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని అన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో పసిపిల్లలు, బాలింతలు గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, అనీమియా బాధితుల ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్త వహించాలని సూచించారు. ఎన్సీడీ సర్వే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో మరింత పారదర్శకంగా నిర్వహించాలని ప్రెగ్నెన్సీ మహిళల పట్ల జాగ్రత్త వహించాలని, టీబి బాధితుల పట్ల మరింత జాగ్రత్త వహించి వారి సకాలంలో మందులు వేసుకునేటట్లు చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో స్థానికసంస్థల ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది సహకారంతో సక్రమంగా విధులు నిర్వహించి ప్రజల ఆరోగ్యానికి దోహదపడాలని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని అన్నారు. జిల్లాలో 4 మలేరియా, 42 డెంగీ కేసులు నమోదు అయ్యాయనీ వారి ఆరోగ్యం నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. అదేవిధంగా చౌడేపల్లి మండలంలో బిల్లూరు అనే గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని, జిల్లాలో 2,14, 901 మంది 60 సంవత్సరాలు పైబడిన వారి ఉండగా అందులో 1,97,913 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని వారిలో 2,215 మందికి క్యాటరాక్ట్ పరీక్షలు చేయగా మరో 480 మందికి చేయాల్సి ఉందని, ఇందులో మొత్తం 42 వేల మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉందని ఎటువంటి ఇబ్బందులు ఉన్న వారిని వెంటనే తగిన చికిత్సకోసం ఆసుపత్రులకు పంపడం జరుగుతుందని డిఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ ప్రభావతి వివరించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో డీఎంవో శ్రీనివాసులు, డిపిఎం హర్షవర్ధన్, ఆర్బిఎస్ కోఆర్డినేటర్ సుదర్శన్, అంగత్వా నివారణ అధికారిని మాధవి, టీబి అధికారి సాయిషర్మిల తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లా ఆసుపత్రిలో నేత్రదాన పక్షోత్సవాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ ప్రభావతి దేవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ నేత్రదానం మహాదానం, దష్టిలేని అభాగ్యుల జీవితాలకు వెలుగు ప్రసాదించాలని కోరారు. ఆగస్టు 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నేత్రదాన పక్షోత్సవాలు జరుగుతున్నాయని ఈకార్యక్రమంలో భాగంగా నేత్రదానం పై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించి నేత్రదానం వల్ల కలిగే ప్రాముఖ్యత, ఆవశ్యకతను తెలియజేయాలన్నారు. దేశంలో సుమారు 1.2 లక్షల మంది కార్నియా అంధత్వంలో మిలియన్ల మంది ఒక కన్ను కార్నియా అంధత్వంలో బాధపడుతున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం కార్నియా మార్పిడి మాత్రమేనని తెలిపారు. సాధారణంగా విటమిన్ ఏ లోపం, కంటి గాయాలు, కంటి వ్యాధులు కార్నియా అంధత్వానికి కారణమని నేత్రదానం చేయడానికి వయసు పరిమితి లేదని, స్త్రీ, పురుషులు వారైనా నేత్రదానం చేయవచ్చు తెలిపారు. షుగర్ వ్యాధి, ఉబ్బసం, శుక్లం ఆపరేషన్ చేసుకున్న వారు కూడా నేత్రదానం చేయవచ్చు అని తెలిపారు. ఒక వ్యక్తి నేత్రదానం వలన ఇద్దరు వ్యక్తులకు కంటి చూపు వస్తుందని, మరణించిన 6 గంటల లోపల కార్నియాను తీయవలసి ఉంటుందని, కావున సమీపంలోని ఆసుపత్రికి త్వరగా తెలియజేయాలని కోరారు. నేత్రదానం కొరకు 8500880126 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్‌కుమార్, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ మాధవి, డాక్టర్ సంధ్య, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న డిఎం అండ్ హెచ్‌ఓ ప్రభావతి దేవి

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రారంభించిన పెద్దిరెడ్డి



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సదుం తహశీల్దార్ కార్యాలయం సమీపంలో నూతన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సదుం మండలం నందు ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అందులో భాగంగా ఈప్రాంతాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు సబ్‌రిజిస్టర్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అనేక అభివద్ధి కార్యక్రమాలను చేపట్టి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల అభిమానాన్ని చూరకొంటున్నారని, అటు వ్యవసాయ రంగానికి ఇటు తాగునీటి కోసం అతిపెద్ద రిజర్వాయర్లను నిర్మిస్తుంటే చంద్రబాబు నాయుడు కోర్టులను అడ్డం పెట్టుకొని నిర్మాణాలను ఆపివేశారని, త్వరలో కోర్టు అనుమతితోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని, ప్రతి గ్రామంలో ఓవర్ హెడ్‌ట్యాంకులు నిర్మించి తాగునీటి కొరత లేకుండా ప్రజలకు కొళాయిల ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. అనంతరం పలువురు రైతులకు వాటర్‌షెడ్డు పథకం ద్వారా మంజూరైన పరికరాలను పంపిణీ చేశారు. అదేవిధంగా సదుం గ్రామంలోని వీధి చిరువ్యాపారులకు సోలార్ లైట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, సదుం మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

'పరిసరాల పరిశుభ్రత ముఖ్యం'



పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్‌ఓ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగర పరిధిలోని సత్యనారాయణపురం అర్బన్ హెల్త్ సెంటర్ ఏరియా లోని శ్రీనగర్ కాలనీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ ప్రభావతి దేవి శుక్రవారం విసత తనిఖీ చేశారు. ఈసందర్భంగా డిఎం అండ్ హెచ్‌ఓ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున ప్రజలందరూ ఎవరికివారు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ప్రజలందరూ సమిష్టిగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. దీని వలన దోమల పెరుగుదల ఆగి దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్త పడవచ్చు అని మలేరియా, డెంగీ వంటి విషజర్వాలకు గురికాకుండా ఉండవచ్చు అన్నారు. ఇంటి పరిసరాలలో ఎక్కడైనా ఎక్కువ మోతాదులో నీటినిల్వ ఉంటే మీకు దగ్గరలోని సచివాలయ శానిటేషన్ సెక్రటరీకి తెలియజేస్తే వారు క్లియర్ చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసులు జిల్లా మలేరియా అధికారి, డాక్టర్ లోకేష్ మున్సిపల్ హెల్త్‌ఆఫీసర్, సబ్‌యూనిట్ అధికారి పీరుసాహెబ్, శానిటేషన్ సెక్రటరీ, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గద్దర్ సంస్మరణ సభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- చౌడేపల్లి: ప్రజాపోరాట యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభను ఈనెల 3న పుంగనూరులోని అంబేద్కర్ భవనంలో నిర్వహించనున్నట్లు స్థానిక అంబేద్కర్ భవననిర్మాణ అధ్యక్షులు బ్యాంకు రెడ్డప్ప తెలిపారు. ఈ మేరకు మండల పరిపాలన భవనంలో సంస్మరణసభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. పుంగనూరు నియోజకవర్గంలోని చౌడేపల్లి, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచర్ల, పుంగనూరు మండలాల్లోని ప్రజలందరూ తప్పక హాజరై సంస్మరణ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సభకు చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డప్ప పుంగనూరు నియోజకవర్గ పరిశీలకులు జింకా చలపతి, దళిత నాయకులు మధు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమల సుదర్శన్, బాస్ అధ్యక్షుడు పిటిఎం శివ, విశ్రాంతి ఎంఈఓ పోకబోలు రెడ్డప్ప ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని తెలిపారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. గడ్డంవారిపల్లి ఎంపీటీసీ తొండ శ్రీరాములు వైయస్సార్సీపి ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ వరద గోవిందు, అంబేద్కర్ భవన కార్యవర్గ సభ్యుడు గుడ్లూరు కష్ణమూర్తి చెక్కల గంగాధర్, సమరసత సేవ సమితి నాయకుడు కూరపర్తి శ్రీనివాసులు పాల్గొన్నారు.

త్వరలోనే కమిటీలు : రామచంద్ర యాదవ్

ప్రజాశక్తి- పుంగనూరు: భారత చైతన్య యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ గురువారం రాత్రి పుంగనూరు నుండి విజయవాడకు బయల్దేరారు. ఆయన రోడ్డుమార్గం ద్వారా వస్తున్నారన్న విషయం పార్టీ శ్రేణులకు, నాయకులకు, అభిమానులకు తెలియడంతో ఆయనకు వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తనను కలిసిన అభిమానులు, శ్రేణులతో రామచంద్ర యాదవ్‌బీసీవై పార్టీ కమిటీల నియామక, ఉద్యోగాల సంబరం, భవిష్యత్తు ప్రణాళికలు అన్నీ వివరించారు. ఈనెల 2,3 తేదీల్లో నిర్వహించనున్న ఉద్యోగాల సంబరం రాష్ట్రరాజకీయ వర్గాల్లోనూ కదలిక తీసుకురాగా.., యువతలో కొత్తఆశలు చిగురించేలా చేసిందని.. ముందుగా చెప్పినట్టు 50వేలకు పైగా యువతకు ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఈ కార్యక్రమం ముగిసిన వెంటనే కమిటీల నియామకంపై కసరత్తు పూర్తిచేసి, జిల్లాలు, నియోజకవర్గాల వారీగా కార్యవర్గం ఏర్పాటు చేస్తామన్నారు. పూర్తిగా కమిటీల నియామకం తర్వాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి, జనంలో నిత్యం కార్యక్రమాలు ఉండేలా ప్రణాళికలు వేస్తున్నామని ఈ రెండుపార్టీల దోపిడీని కక్కించి, ప్రజలను స్వేచ్ఛగా ఉండనీయడమే సామాన్యుడి చేతిలో పగ్గాలు ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు.

గ్లోబల్ వార్మింగ్ తగ్గించాలి..

ప్రజాశక్తి- పలమనేరు: పట్టణంలో జీవితబీమా సంస్థ వారిచే ఇన్సూరెన్స్‌డే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలమనేరు ప్రకతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర జీవిత బీమాసంస్థలోని అందరి ఉద్యోగస్తులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లిచెట్ల దేవేంద్ర మాట్లాడుతూ మొక్కలు నరికేయడం వలన కాలుష్యం పెరిగి పర్యావరణం దెబ్బతిందని, ఇకనైనా మొక్కలను బాగా పెంచి గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించాలని పిలుపునిచ్చారు. అనంతరం మందారం, దేవగన్నేరు, గన్నేరు, తులసీ, స్నేక్ ప్లాంట్, నిమ్మ, సపోటా, రణపాల, సుమారు 30 మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజరు, పలమనేరు జీవిత బీమా ఉద్యోగస్తులు యుగంధర్, మూర్తి, కుమార్ స్వామి రెడ్డి పాల్గొన్నారు.

అర్హులకు కొత్త పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలలో భాగంగా అర్హులైన వారికి కొత్త పింఛన్లు అందివ్వడం జరిగిందని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ డివి.డిల్లెయ్య తెలిపారు. మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49. కొత్తపల్లిమిట్ట గ్రామంలో కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అర్హులైన వారికి కొత్త పింఛన్లు కొత్తపల్లి గ్రామ సచివాలయంలో అందించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన వితంతువులు ఐదుగురు, వికలాంగులకు ఇద్దరు, వయోవద్ధులకు పది మందికి మొత్తంగా 17 మందికి పింఛన్లు అందించడం జరిగిందన్నారు. మరో విడత 12 మంది అర్హులైన వారికి పింఛన్లు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ విజయబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ ధనలక్ష్మి, ఎట్టేరి రామ్మూర్తి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

81 శాతం పింఛన్లు పంపిణీ : ఎంపిడిఓ

బంగారుపాళ్యం: 81శాతం పింఛన్ల పంపిణీ చేపట్టినట్టు ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. మండలంలో నూతనంగా 150 పింఛన్లు మంజూరయ్యాయని 350 పింఛన్లు పరిశీలన చేపట్టాలని అన్నారు. శుక్రవారం ఉదయం వాలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ కార్యక్రమం 81 శాతం పూర్తయిందని మిగతా రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.

డస్ట్ బిన్లు వితరణ

ప్రజాశక్తి- యాదమరి: కాశిరాళ్లకె.గొల్లపల్లి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛపక్వాడ కార్యక్రమం శుక్రవారం యాదమరి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సహకారంతో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథి సిటిఎం అమితాబ్ సర్దార్, ఐఓసీఎల్ ఇంజనీర్లు ఆంజనేయులు విచ్చేసి మాట్లాడారు. పాఠశాల ఆవరణంలో పరిశుభ్రత పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్నప్పుడే విద్యార్థులకు మానసిక ఒత్తిడి తగ్గి చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రూ.8వేలు విలువ చేసే డస్ట్‌బీన్స్ పాఠశాలకు అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా పాఠశాలకు వంట గదిని నిర్మించడానికి సుమారు 11 లక్షల విలువతో ప్రతిపాదన పంపుతున్నామని ఐఓసిఎల్ ఇంజనీర్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత, ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, దామోదర్‌రెడ్డి, కనకాచారి, మదన్ మోహన్‌రెడ్డి, మురళీధర్ రెడ్డి, విజయ్‌కుమార్, చిన్నదొరై, అరుణ, భారతి, వాణి పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వినాయక విగ్రహాలకు అనుమతులు తీసుకోవాలని సిఐ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి విగ్రహాలను మండపాల్లో నిర్వహించేందుకు మూడు రోజులకు మాత్రమే అనుమతి మంజూరు చేస్తామని, వినాయక కమిటీ సభ్యులు ముందస్తు సమాచారాన్ని అందించాలని, వినాయక విగ్రహం ఎత్తు ఎన్నిరోజుల నిర్వహణ కార్యక్రమాలు చేపడతామని, ముందు పోలీస్‌స్టేషన్‌లో తెలిపి అనుమతి తీసుకోవాలన్నారు. అనంతరం మూడవరోజు నిమర్జన కార్యక్రమం చేపట్టాలని అందుకు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

నీటిశుద్ధి యంత్రం వితరణ

ప్రజాశక్తి- యాదమరి: డీకేచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తాగునీటి ప్యూరిఫైయర్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన పార్థసారథి వితరణ చేశారు. శుక్రవారం డీకేచెరువు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళున్న పార్థసారధికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు మధుసూదన్, కిరణ్, బాలసుబ్రమణ్యం, మనీ, గిరిబాబు, రంగలక్ష్మి ఉమాదేవిలకు పార్థసారథి పూలమాలవేసి దుస్సాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వాటర్ ప్యూరిఫైయర్ విద్యార్థులకు అందించారు.

ఆహ్వాన పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- శాంతిపురం: శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు ఆహ్వాన పోస్టర్లను రాళ్ళబుదుగురు ఎస్సై మునుస్వామి చేతుల మీదగా శుక్రవారం ఆవిష్కరించారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో సెప్టెంబర్ 6వ తేదీ శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు మండల పరిధిలోని శివరాంపురం గ్రామంలో ప్రారంభించి 9వ తేదీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా కరపత్రాలను అందరికీ అందజేశారు.

ఆంధ్రా సరిహద్దులో...

యథేచ్ఛగా మద్యం అమ్మకాలు

పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

ప్రజాశక్తి- గుడుపల్లి: ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన బిసానతం గ్రామ పంచాయతీలో విచ్చలవిడిగా కర్ణాటక మద్యం అమ్మకాలు జరుపుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకున్న పాపానపోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండలంలోని బిసానతం గ్రామపంచాయతీ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉంది దీంతో కొందరు అక్రమంగా కర్ణాటక మద్యంను తీసుకొచ్చి ఆంధ్ర సరిహద్దులు అధిక ధరలకు అమ్ముకుంటూ అక్రమంగా సంపాదించడంతో పాటు గ్రామంలోని యువతను మత్తుకు బానిసలు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఆంధ్ర సరిహద్దులో ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం చూస్తుంటే అధికారులు మామూళ్లకు అలవాటుపడ్డారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుని అక్రమం మద్యం ఆపాలని గ్రామంలో మహిళలు కోరుతున్నారు.


ఆంధ్ర సరిహద్దుకు అతి సమీపంలో ఉన్న మద్యం షాపు

వర్షం పడితే జాగరణ

కొద్దిపాటి వర్షానికి ఇళ్లలోకి నీరు.. చంటి పిల్లలను మోస్తున్న తల్లులు పట్టించుకోని పాలకులు అధికారులు



ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని గుండిగల్లు పంచాయతీ గంగాపురం గ్రామంలో 70 కుటుంబాలు జీవిస్తున్నాయి. ఈగ్రామానికి ఎలాంటి మౌలిక వసతులు లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికే నీరు ఇల్లలేక చేరుతున్నాయి. వర్షం వచ్చిన రోజు చంటి పిల్లలను చంకన పెట్టుకుని రాత్రి అంతా జాగారం చేయాల్సిందే అని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం చుట్టుపక్కల నీళ్లు అన్ని గ్రామంలో చేరడంతో గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నట్లు వారు విచారణ వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అభివద్ధి పథంలో నడుస్తూ ఉన్న మా గ్రామం మాత్రం ఎలాంటి మౌలిక వసతులు లేవని కనీసం తాగునీరు కూడా లేకపోవడంతో వ్యవసాయ బోరులకు వెళుతున్నామని విచారం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను అనేకసార్లు అధికారులకు ప్రజాప్రతినిధుల దష్టికి వినతి పూర్వకంగా తెలియజేసినా ప్రజలు లేకపోయిందని సంబంధిత అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరుచున్నారు.



విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌లు పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సంతపేటలోని స్థానిక పిఎన్‌సి మున్సిపల్ నగర బాలికొన్నత పాఠశాలలో శుక్రవారం గురజాల జగన్‌మోహన్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత బస్సుపాస్‌లను నిర్వాహకులు గురజాల చెన్నకేశవ నాయుడు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేదకుమారి తెలిపారు. ఈసందర్భంగా చెన్నకేశవ నాయుడు మాట్లాడుతూ పేదవిద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో తమ ట్రస్టు ద్వారా నియోజకవర్గవ్యాప్తంగా విద్యాభివృద్ధికి వివిధ రకాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందనానరు. భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలను ఇదే విధంగా ముందుకు తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌టిసి 1డిపో అసిస్టెంట మేనేజర్ సిఎస్.ప్రసాద్, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు జిఎస్.కుమార్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు టిఆర్. కుమార్, ఆర్టీసీ సిబ్బంది మురగేష్, చంద్ర, బాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బస్సు పాసులు పంపిణీ చేస్తున్న చెన్నకేశవ నాయుడు

డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞానసదస్సు



ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, సీనియర్ సివిల్ న్యాయమూర్తి పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది కే.లక్ష్మీపతి మాట్లాడుతూ జూనియర్స్‌పై సీనియర్లు ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టరీత్యా నేరమని తెలిపారు. మనదేశంలో ఈ ర్యాగింగ్ అనేది ఆంధ్ర ప్రదేశ్ రెండవ స్థానంలో ఉన్నదని తెలిపారు. ప్రతి కళాశాల యాజమాన్యం ప్రతి విద్యార్థి దగ్గర యాంటీ ర్యాగింగ్ అప్పిడివిట్ తీసుకోవాలని కళాశాల యాజమాన్యంకు సూచించారు. ఏదైనా ఆకతాయి చేష్టలకు పాల్పడితే లేక అభియోగాలకు పాల్పడి ఎఫ్ఐఆర్ నమోదు అవుతుదని, లైఫ్‌లో ఏప్రభుత్వ ఉద్యోగానికి అర్హులు కారని సూచించారు. సీనియర్ న్యాయవాది ఎల్. భాస్కర్, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సహదేవి, కళాశాల ప్రిన్సిపల్ వెంకటేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ శేఖరం, కళాశాల అధ్యాపక బందం, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.


అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న టీడీపీ

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు పట్టణ ప్రజలకు కౌండిన్య నది నుండి తాగునీటిని సరఫరా చేసే పంప్‌హౌస్ వద్ద అక్రమ ఇసుక తవ్వకాలను తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం అడ్డుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పలమనేరులో ఆ పార్టీ నాయకులు ఇసుక సత్యాగ్రహంలో భాగంగా నాగమంగలం వద్ద నున్న పంప్ హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కౌండిన్యనదిలో అక్రమంగా ఇసుక తవ్వుతున్న ఓ జేసిబి రెండు ట్రాక్టర్‌లను టిడిపి నాయకులు అడ్డుకున్నారు. అనంతరం పోలీసు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి వారికి అప్పజెప్పారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కొన్ని దశాబ్దాలుగా పలమనేరు పట్టణ ప్రజల దాహార్తిని తీరుస్తున్న పంప్ హౌస్ చుట్టూ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలను జరిపిస్తున్నది మున్సిపాలిటిలోని వైసీపీ నాయకులే అంటూ ధ్వజమెత్తారు. సాధారణ ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే ఇసుక కొనలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. ప్రజలు ఇలాంటివన్నీ గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామంటూ సెల్ఫీలతో అక్రమ ఇసుక రవాణాపై ప్రజలకు వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్‌బిసి కుట్టి, గిరిబాబు, నాగరాజు, సుబ్రహ్మణ్యం గౌడ్, మదన్ మోహన్, నదీమ్, సోమశేఖర్,లోకేష్, పురుషోత్తం పాల్గొన్నారు



దాడికి పాల్పడిన సిఐని వెంటనే సస్పెండ్ చేయాలి...

పోలీసుల తీరుపై సర్పంచ్‌ల సంఘం ఆగ్రహం



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నిధులు దారి మళ్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు కోకా ప్రకాష్‌పై పోలీసులు దాడి చేయడాన్ని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర నాయకులు శింగపొలిశెట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యం సిఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గురువారం బంగారుపాళ్యం మండలంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఓ ప్రజాప్రతినిధిని సాక్షాత్తు ఎమ్మెల్యే ఎదుటే పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా సర్పంచులకు కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులను దొంగదారిలో కాజేస్తుందని విమర్శించారు. ఇలా నిధులు లేక పంచాయతీల్లో ఓట్లేసిన ప్రజలు నిలదీస్తుంటే ఏమీ చేయలేని పరిస్థితుల్లో భిక్షాటన చేసైనా తమ గ్రామంలోని సమస్యలను తీర్చుకోవాలని భిక్షాటన చేస్తే తప్పు అని ప్రశ్నించారు. ఇలాంటి దాడులు పునరావతమైతే భవిష్యత్తులో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. విలేకరుల ఎసమావేశంలో పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు ధనంజయ యాదవ్, సుబ్రహ్మణ్యం, సర్పంచులు పాల్గొన్నారు.

యాదమరి: సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోకా ప్రకాశ్ నాయుడుపై పోలీసులు దాడి చేయడం హేయమైన చర్య అని దళవాయిపల్లి, భూమిరెడ్డిపల్లి, ఓటేరుపల్లి సర్పంచ్‌లు యశోద, హేమయ్య నాయుడు, పత్తిపాటి భాగవతిలు తప్పుబట్టారు. ఈమేరకు శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో పోలీసులపై మండిపడ్డారు. సీఐ నాగరాజ రావు సర్పంచ్‌పై దాడి చేయడం సిగ్గు చేటన్నారు. దాడికి పాల్పడిన సీఐను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



ప్రజాశక్తి- వికోట: మండల పరిధిలోని కల్లుపల్లి గ్రామంలో అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. సిఐ లింగప్ప తెలిపిన వివరాల మేరకు... కళ్ళుపల్లికి చెందిన ఇర్ఫాన్ భార్య తహిరాభి (30) గత కొంతకాలంగా కుటుంబ కలహాలతో గొడవలు పడుతుండేవారు. ఈ క్రమంలో శుక్రవారం ఇర్ఫాన్ దంపతులు మళ్లీ గొడవపడ్డారు. ఈవిషయం తెలుసుకున్న తహిరబి కుటుంబ సభ్యులు ఇంటికొచ్చి చూసేసరికి తమ బిడ్డ నిర్జీవంగా పడి ఉండడంతో భర్తే తహిరాభిని హత్య చేసి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతురాలికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. వీరు కూలి పనులు చేసుకుని జీవనం సాగించే వారు. వీకోట అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ లింగప్ప కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరుకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సారా విక్రేత అరెస్ట్



ప్రజాశక్తి- నగరి: విజయపురం మండలం, కేవీపురం గ్రామంలో సారా విక్రయిస్తున్న ఆర్.కాటయ్య (47) అనే వ్యక్తిని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ వర్ధనాదేవి అరెస్ట్ చేశారు. శుక్రవారం సమాచారం మేరకు సారా విక్రయాలపై ప్రాంతంలో సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించిన ఆమె సారా విక్రయిస్తున్న కాటయ్యను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుంచి 10 లీటర్ల సారాను, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించారు. తనిఖీలో ఎస్ఐ భానుప్రకాష్, హెడ్‌కానిస్టేబుల్ బాలముని, మోహన్‌రెడ్డి, పీసీలు హిదయతుల్లా, కార్తిక్, గురవయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి -సోమల: మండలంలోని బోనమంద ప్రాథమికపాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బ్రహ్మం 40 అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. 2021లో బోనమంద పాఠశాలలో ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, ఊపిరితిత్తుల వ్యాధి కారణంగా చికిత్స పొందుతూ పీలేరు పట్టణంలో కాపురం ఉంటున్నారు. బ్రహ్మం మృతికి పలువురు ఉపాధ్యాయులు తమ సంతాపాన్ని తెలియజేశారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య వారోత్సవాలు

సిహెచ్ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి- యాదమరి: ప్రతి శుక్రవారం పారిశుద్ధ్య వారోత్సవాలు డ్రైడే పాటించాలని యాదమరి సిహెచ్ఓ లక్ష్మీనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రాథమికఆరోగ్యకేంద్ర పరిధిలోని కీనాటంపల్లి హరిజనవాడలో ఫ్రైడే డ్రైడేపై ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సిహెచ్ఓ మాట్లాడుతూ దోమల వ్యాప్తి వల్ల అనేక ప్రాణాంతకమైన జబ్బుల భారిన ప్రజలు పడుతున్నారన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి పెరిగే దోమలను నివారించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి దివ్య, ఎంఎల్‌హెచ్‌పి దిల్షాద్, మహిళా ఆరోగ్య కార్యకర్త అమ్ములు, ఆశా కార్యకర్త అంజలి గ్రామస్తులు పాల్గొన్నారు.

గాలివానకు నేలకొరిగిన ట్రాన్స్‌ఫార్మర్లు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని ధర్మపురి పంచాయతీలోని ఎస్సీకాలనీకి సమీపాన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ గురువారం రాత్రి గాలివానకు త్రీఫేస్ సింగల్ ఫేస్ రెండు ట్రాన్స్ఫారాలు కిందకి పడిపోయాయి. శుక్రవారం ఉదయం దీన్ని గమనించిన గ్రామస్తులు స్థానిక లైన్మెన్‌కు తెలపడంతో వెంటనే వారు స్పందించి సర్పంచ్ బాలకష్ణ, ఎంపీటీసీ నాగరాజ సహాయంతో ఏఈ హేమచంద్రుడు లైన్మెన్ గోపాల్ ట్రాన్స్ఫార్మర్లు అమర్చడానికి కూలీల ద్వారా మరమ్మతులు నిర్వహించి గ్రామంలోని గహాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా అందించారు.



గృహసారథికి ఆర్థిక భరోసా

ట్రస్టు ద్వారా రూ.50 వేలు అందించిన ఆర్కేరోజా



ప్రజాశక్తి- నగరి: ఆపదలో ఉన్న వారికి తానెప్పుడు అండగా ఉంటానని మంత్రి ఆర్కేరోజా మరోమారు నిరూపించారు. మండలంలోని తెరణి గ్రామానికి చెందిన గృహసారథి మోహన్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి సీఎంసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వచ్చి ప్రస్తుతం స్వగహానికి చేరుకున్నాడు. శుక్రవారం తెరణి గ్రామానికి వెళ్లిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా గహసారథి మోహన్‌ను పరామర్శించి ఆరోగ్య విషయంపై ఆరాతీశారు. అధైర్యపడాల్సిన అవసరం లేదని తానున్నానంటూ భరోసా ఇచ్చారు. గృహసారథికి 'రోజా చారిటబుల్ ట్రస్ట్' ద్వారా రూ.50వేల ఆర్థిక సహాయం అందించారు. ఆమె వెంట సర్పంచ్ నిర్మలాడింపుల్, స్థానిక నాయకులు మోహన్ పాల్గొన్నారు.

విధులు బహిష్కరించి

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి- నగరి: పుత్తూరుకు చెందిన కె.మురగారెడ్డి అనే న్యాయవాదిపై కొందరు చేయిచేసుకోవడాన్ని ఖండిస్తూ నగరి జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టుకు చెందిన న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం విధులను బహిష్కరించి నిరసనకు పాల్పడిన వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలులోకి తెచ్చి న్యాయవాదులకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మణివాసగం, ఉపాధ్యక్షులు వేలాయుధం, కార్యదర్శి జాన్ జోష్, సహకార్యదర్శి కె.రాము, కోశాధికారి నాగరాజన్, న్యాయవాదులు సుబ్రమణిరెడ్డి, సోమసుందరి, ఉదయభాను, మహదేవన్, బాబు, ఇజి బాబు, ధరణి, తిరుమల పాల్గొన్నారు.

కారుణ్య నియామకం ద్వారా

ఉద్యోగ నియామకాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక సంస్థలో కారుణ్య నియామకాల ద్వారా ఇద్దరికీ, మెడికల్ ఇన్వాలిడేషన్ కింద ఒకరికి ఉద్యోగ నియామకాలు చేపట్టారు. శుక్రవారం నగర కమిషనర్ డాక్టర్ జె అరుణ అభ్యర్థుల దరఖాస్తులు, ధవపత్రాలను పరిశీలించారు. కుటుంబ సభ్యుల విచారణ చేపట్టారు. అందుబాటులో ఉన్న ఖాళీల మేరకు ఉద్యోగ నియామకాలు చేపట్టారు. మరణించిన కుటుంబ సభ్యులకు అందాల్సిన ప్రయోజనాలు వీలైనంత త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థలో గ్యాంగ్ మజ్దూర్‌గా విధులు నిర్వహిస్తూ మరణించిన కె. సెల్వరాజ్ కుమార్తె కె.గుణవతికి గ్యాంగ్ మజ్దూర్ గాను, సహాయకులుగా విధులు నిర్వహిస్తూ మతి చెందిన వి.పి.భాస్కర్ భార్య బి.హేమావతికి సహాయకులుగా ఉద్యోగం నియామకం చేశారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కింద ఏసీ శేఖర్ కుమారుడు ఏసీ లోకేష్‌కు గ్యాంగ్ మజ్దూర్‌గా నియమించారు. నగర మేయర్ ఎస్.అముద వీరికి ఉద్యోగ నియామకపత్రాలను శనివారం అందివ్వనున్నారు. కార్యక్రమంలో ఎంఈ వెంకట ప్రసాద్, మేనేజర్ తనూజ, ఈ1 క్లర్క్ సురేష్ పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యం

కురబ మల్లికార్జున

ప్రజాశక్తి- వికోట: రాష్ట్రంలో అన్నిరంగాల్లో వెనుకబడిన బీసీ వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కురుబ మల్లికార్జున తెలిపారు. బీసీ వర్గాల్లో చైతన్యం తీసుకొచ్చే లక్ష్యంతో ఉరవకొండ నుండి శ్రీకాకుళం వరకు యాత్రను చేపట్టామన్నారు. అందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన వికోటలోని అంబేద్కర్ కూడలిలో వారు మాట్లాడుతూ బీసీలకు అధికారం కలిపించడం బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా అన్ని వర్గాలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ విధానాలు సిద్ధాంతాలను అనుసరిస్తున్న బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో, ఆర్థికన్యాయ వ్యవస్థలలో అందరికీ సమానఅవకాశాలు ఉండాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు కురుబకుల సంఘం నేతలు వారిని కలిసి సంఘీభావం తెలిపారు.

బిసి సాధికారత సాధించుకుందాం...

ఈడిగ బిసి సాధికార రాష్ట్ర కన్వీనర్ అమర్నాథ్ గౌడ్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండలంలోని బొమ్మయపల్లి పంచాయతీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ ఆలయంలో చిత్తూర్ పార్లమెంట్ ఈడిగ కన్వీనర్ బస్సా నాగరాజు గౌడ్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా ఈడిగ గౌడ్ ఉన్నారని వారి సంక్షేమం కోసం టిడిపి పలు పథకాలను ప్రారంభించిందని, వాటిని ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయకపోగా ఈడిగలకు కల్లు కార్పొరేషన్ పింఛన్ అందివ్వడం లేదని బిసి సాధికారత సాధనకు పోరాడాలని కోరారు. మురళీమోహన్, జయప్రకాష్ నాయుడు, జయచంద్రనాయుడు, కోదండయాదవ్, చంద్రశేఖర్ గౌడ్, నారాయణ గౌడ్, వెంకట్ గౌడ్, రాధాకష్ణ గౌడ్ పాల్గొన్నారు.